# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 206 బుధవారం 31 జనవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి బ్రేక్!

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు కొత్త సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించవద్దు
- కోదండరాం, అమీర్ ఆలీఖాన్ ప్రమాణస్వీకారానికి తెలంగాణ హైకోర్టు బ్రేక్!
- కోదండరాం, అమీర్ అలీఖాన్ ల నియామకాన్ని హైకోర్టులో సవాల్ చేసిన బీఆర్ఎస్ నేతలు
- తమ పిటిషన్ తేలేవరకు ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి
- యథాతథస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి తెలంగాణ హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కొత్త ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించవద్దని ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెల 8వ తేదీ వరకు యథాతథస్థితిని కొనసాగించాలని తెలిపింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా -మిగతా3లో

# వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుడదు



- ఆ బాధ్యతలు సర్పంచ్‌లదే
- గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులు సర్పంచ్‌లకే..
- ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలి
- అవసరమైన విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సూచన
- వచ్చే వేసవికాలంలో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలి
- గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే విడిగా సర్పంచులకు అప్పగించాలి

హైదరాబాద్

గ్రామాల్లో తాగునీటి నిర్వహణ విధులను సర్పంచులకు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వాళ్లకే ఇవ్వాలని అన్నారు. అందుకు అవసరమైన విధివిధానాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల వరకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే బాధ్యతను మిషన్ భగీరథ విభాగమే తీసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డితో కలిసి సంబంధిత విభాగాల అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి నిర్వహణ, నల్లాలు, పైపులైన్ల మెయింటెనెన్స్ మాత్రమే -మిగతా3లో

## గద్దర్ విగ్రహ ఏర్పాటుకు లైన్‌క్లియర్

- స్థలం కేటాయించిన రేవంత్ సర్కార్
- ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం ఏర్పాటుకు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్
- విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్న రేవంత్
- విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు




సంగారెడ్డి

తెలంగాణ ఉద్యమ గొంతుక.. ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. విప్లవ కవి, ప్రజా గాయకుడు గద్దర్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. గద్దర్ విగ్రహ ఏర్పాటుకు టీఎస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానానికి ఆమోదం తెలిపింది. విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ మరణ వార్త తెలిసిన వెంటనే రేవంత్ రెడ్డి ఆసుపత్రికి చేరుకున్న సంగతి తెలిసిందే. ఆయన భౌతికకాయాన్ని ఎల్బీ స్టేడియంకు -మిగతా3లో

## ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేత

- ప్రస్తుత పార్లమెంట్ చివరి సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం
- ఈ సమావేశాల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదించనున్న కేంద్ర సర్కార్
- సస్పెండ్ అయిన ఎంపీలందరినీ సభకు వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం తరపున విన్నవించినట్లు వెల్లడి
- ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మలా సీతారామన్



# బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

- ముఖ్యమంత్రి రేవంత్ ని కలిసిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య
- సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.కృష్ణయ్య
- రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించిన రాజ్యసభ సభ్యుడు
- బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎంను కోరిన ఎంపీ



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య సచివాలయంలో కలిశారు. మంగళవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఉన్నారు. రేవంత్ రెడ్డికి ఆర్.కృష్ణయ్య శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బీసీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. మంత్రివర్గ విస్తరణలో ఉపముఖ్యమంత్రి పదవితో పాటు ఐదు మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే దిశగా సాగుతుండటంతో హామీలపై నమ్మకం ఏర్పడిందన్నారు.



## ఝార్ఖండ్‌లో నాయకత్వ మార్పు

- హేమంత్ సోరెన్ భార్యకు పగ్గాలు
- మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్
- తన అధికారిక నివాసంలో మంత్రులు, జేఎంఎం ఎమ్మెల్యేలతో భేటీ
- ఈ సమావేశానికి ఆయన సతీమణి కల్పన కూడా హాజరు కావడంతో నాయకత్వం మారొచ్చనే ఊహాగానాలు

ఆ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం

# సహకరించాలి



- కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికు లేఖ
- జంట నగరాలకు వస్తున్న రైల్వే ప్రయాణికులకు మరింత సౌలభ్యాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- చర్లపల్లి టర్మినల్ నిర్మాణానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయి
- ఆ ప్రాజెక్టు కోసం భూ కేటాయింపులు కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉంది
- రహదారి విస్తరణకు సహకారం అందించాలి

# ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేత

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో మంగళవారం కేంద్రం ఆల్‌పార్టీ మీటింగ్ నిర్వహించింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఉభయ సభలకు చెందిన అన్ని పార్టీల నేతలతో పార్లమెంట్ లైబ్రరీలో సమావేశమయ్యారు. సమావేశంలో 30 పార్టీలకు చెందిన 45 మంది నేతలు పాల్గొన్నారని ప్రహ్లాద్ జోషి తెలిపారు. మెరుగైన వాతావరణంలో సమావేశం జరిగిందన్నారు. 17వ లోక్‌సభ చివరి సమావేశాలని పేర్కొన్నారు.

లోక్‌సభ, రాజ్యసభల్లో సస్పెండ్ అయిన ఎంపీలకు గుడ్ న్యూస్ రానుంది. వారిపై సస్పెన్షన్లు ఎత్తివేసేందుకు ప్రివిలేజ్ కమిటీకి ప్రభుత్వం నుంచి సూచనలు వెళ్లాయి. ప్రస్తుత పార్లమెంట్ చివరి సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ఈ సమావేశాల్లో ప్రతిపాదించనున్నారు. చివరి సమావేశాలు కావడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. గత సమావేశాల సందర్భంగా సస్పెన్షన్‌కు గురైన ప్రతిపక్ష సభ్యులందరి సస్పెన్షన్లను ఉపసంహరించుకోవాలని కోరుతూ లోక్ సభ, రాజ్యసభ ప్రివిలేజెస్ కమిటీలతో ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. సస్పెన్షన్ కు గురైన ఎంపీలు తిరిగి సమావేశాలకు హాజరడం ద్వారా నిర్మాణాత్మక చర్చలకు అనువైన వాతావరణాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పుడు లోక్‌సభ లో దుండగులు చొరబడ్డారు. ఈ ఘటనతో పార్లమెంట్ దద్దరిల్లింది. డిసెంబరు 13 న ఈ ఘటన జరిగింది. నాటి ఈ భద్రతా వైఫల్యం పై హోం మంత్రి ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబట్టాయి. ఎంతకీ వినక పోవడంతో ఉభసభల నుంచి సభ్యులను సస్పెండ్ చేసారు. ఉభయ సభల నుండి ఏకంగా 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసారు. వీరిలో 132 మందిని "మిగిలిన సెషన్" వరకు సస్పెండ్ చేశారు. లోక్‌సభకు చెందిన ముగ్గురు



ఎంపీలు, రాజ్యసభకు చెందిన 11 మంది ఎంపీలను సంబంధిత హౌస్ ప్రివిలేజెస్ కమిటీల నివేదిక పెండింగ్‌లో ఉంచింది. ఇప్పుడు ప్రభు?త్వమే వారి సస్పెన్షన్లను ఎత్తి వేయాలని కోరుతూండటంతో.. వారంతా మళ్లీ సభకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. జనవరి 31న రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ సమర్పించనున్నారు. ఫిబ్రవరి 9న సమావేశాలు ముగుస్తాయి. ఈ చివరి సమావేశాలు కావడంతో అర్థవంతమైన చర్చలకు అవకాశం కల్పించడం, ఎంపీలందరూ పాల్గొనేలా చూడటంపై దృష్టి సారించారు. రాష్ట్రపతి ప్రసంగం, ఓట్ ఆఫ్ అకౌంట్స్ పై చర్చలకు వీలు కల్పించే ప్రణాళికలతో ఈ సమావేశాల్లో సమగ్రంగా పాల్గొనేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యసభ ప్రివిలేజెస్ ప్యానెల్ ప్రతినిధి మాట్లాడుతూ ఎంపీలందరినీ చర్చల్లో పాల్గొనేందుకు అనుమతిస్తామని, రాష్ట్రపతి ప్రసంగాన్ని గౌరవిస్తామని అంటున్నారు. సస్పెన్షన్ల ఎత్తివేత నిర్ణయం మరింత సహకారాత్మకంగా .. బడ్జెట్ సమావేశాలు పార్లమెంటరీ చర్చకు, చర్చలకు కీలక అవకాశాన్ని కల్పిస్తాయని అంచనా వేస్తున్నారు.

లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌తో మాట్లాడినట్లు తెలిపారు. సస్పెండ్ అయిన ఎంపీలందరినీ సభకు వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం తరఫున విన్నవించినట్లు చెప్పారు. దీనికి స్పీకర్, చైర్మన్ అంగీకరించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది ఏప్రిల్-మేలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కేంద్రం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. కార్యక్రమంలో సభ సజావుగా సాగేందుకు విపక్షాల నుంచి సహకారం అందించాలని కోరారు.

# ఝార్ఖండ్‌లో నాయకత్వ మార్పు

**రాంచీ :** భూకుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఎట్టకేలకు అజ్ఞాతం వీడారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన రాంచీలో ప్రత్యక్షమయ్యారు. తన అధికారిక నివాసంలో మంత్రులు, జేఎంఎం ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఆయన సతీమణి కల్పన కూడా హాజరు కావడంతో నాయకత్వం మారొచ్చనే ఊహాగానాలు వస్తున్నాయి. ఈ క్రమంలో సోరెన్ నివాసంతో పాటు రాజ్ భవన్, ఈడీ కార్యాలయం వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఓవైపు ఈడీ విచారణ, మరోవైపు సీఎం అందుబాటులో లేకపోవడంతో ఝార్ఖండ్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్ర నాయకత్వ మార్పు తప్పదనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇదే సమయంలో తాజాగా సోరెన్ అజ్ఞాతం వీడారు. ఝార్ఖండ్ ముక్తి మోర్చా – జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ కూటమి ఎమ్మెల్యేలతో భేటీ కావడం, ఈ సమావేశంలో సోరెన్ భార్య కల్పన కూడా పాల్గొనడం ఆ ఊహాగానాలకు బలం చేకూరింది. సతీమణికి సీఎం సోరెన్ ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. భూకుంభకోణానికి సంబంధించి మనీ



లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సోరెన్ ను ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు సోమవారం ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసానికి వెళ్లారు. 13 గంటలు ఎదురుచూసినా సోరెన్ మాత్రం అందుబాటులోకి రాలేదు. అయితే, సీఎం నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు 2 బీఎండబ్ల్యూ కార్లు, పలు కీలక దస్త్రాలు, రూ. 36 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాత్రి వరకూ ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 31న (బుధవారం) రాంచీలోని తన నివాసానికి రావాలని సోరెన్ ఇప్పటికే ఈడీ అధికారులకు సందేశం పంపారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆయన్ను ఈడీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈడీ అధికారులు విచారించేందుకు వెళ్లిన సమయంలో సోరెన్ అందుబాటులో లేకపోవడంతో 'సీఎం మిస్సింగ్' అంటూ బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. సోరెన్ చిత్రంతో ఉన్న పోస్టర్ ను ట్విట్టర్ లో పోస్ట్ చేసి, ఆయన గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 11 వేల రివార్డు ప్రకటించింది. కాగా, ఝార్ఖండ్ లో తాజా రాజకీయ పరిణామాలపై గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్పందించారు. అందరిలాగే తాను కూడా సీఎం సోరెన్ నుంచి స్పందన కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. 'చట్టానికి ఎవరూ అతీతులు కాదు. రాజ్యాంగ పరిధిలోనే మనం పని చేయాలి. రాజకీయ విభేదాలతో నాకు సంబంధం లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలగకూడదు.' అని పేర్కొన్నారు.

# ఈయన మాకు అవసరం లేదు

ఇండియా కూటమిలో కాంగ్రెస్ ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోందంటూ ఆరోపణలు చేసి, బీహార్ లో మహా ఘట్ బంధన్ కూటమికి గుడ్ బై చెప్పిన బీహార్ సీఎం నితీశ్ కుమార్... బీజేపీతో జట్టుకట్టి మరోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, నితీశ్ కుమార్ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తొలిసారిగా స్పందించారు. ఈయన (నితీశ్ కుమార్) మాకు అవసరం లేదు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొద్దిగా ఒత్తిడి తగలగానే యూ-టర్న్ తీసుకున్నాడు అని విమర్శించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర బీహార్ లో కొనసాగుతోంది. బీహార్ లో పూర్ణియా వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

బీహార్ లో కులగణన కారణంగానే నితీశ్ కూటమి నుంచి తప్పుకున్నాడని, కులగణనపై కాంగ్రెస్ పట్టుబట్టడం నితీశ్ కు నచ్చలేదని అన్నారు. బీహార్ లో మహా ఘట్ బంధన్ కూటమి సామాజిక న్యాయం కోసం పోరాడుతుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.




**బీజేపీకి కుల గణన భయం పట్టుకుందని**

విపక్ష ఇండియా కూటమి నుంచి బయటపడిన నితీష్ కుమార్ తిరిగి ఎన్డీయే కూటమిలో చేరి మళ్లీ బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఉదంతంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తొలిసారిగా స్పందించారు. నితీష్ కుమార్ అవసరం తమకు లేదని, బీజేపీ ఒత్తిడితోనే ఆయన యూటర్న్ తీసుకుని కాషాయ కూటమికి చేరువయ్యారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీకి కుల గణన భయం పట్టుకుందని ఆయన ఆరోపించారు. ఇక రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర బిహార్‌లోకి ప్రవేశించింది. బిహార్‌లో కుల గణన చేపట్టాలని తాను నేరుగా నితీష్‌ను కోరానని, తమతో పాటు ఆర్జేడీ సైతం సర్వేకు పట్టుబట్టాయని అన్నారు. కులగణనకు భయపడిన బీజేపీ ఈ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ నితీష్‌పై ఒత్తిడి పెంచిందని, దొడ్డిదారిన పారిపోయేందుకు నితీష్‌కు పాచిక విసిరిందని రాహుల్ దుయ్యబట్టారు. ప్రజలకు సామాజిక న్యాయం కల్పించడం తమ కూటమి (ఇండియా బ్లాక్) బాధ్యతని, దీనికోసం తమకు నితీష్ అవసరం లేదని రాహుల్ స్పష్టం చేశారు. నితీష్ కుమార్ తరచూ ఎన్డీయే, మహాకూటమిల మధ్య దోబూచులాడటాన్ని ప్రస్తావిస్తూ సీఎం రాజ్‌భవన్‌కు వెళ్లి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి తిరిగి కారులో వస్తూ తన శాలువా రాజ్‌భవన్‌లో మరిచిపోయానని గుర్తుకువచ్చి తిరిగి వెళతారని, ఇంత త్వరగా రాజ్‌భవన్‌కు తిరిగివచ్చారేమిటని గవర్నర్ ప్రశ్నిస్తారని రాహుల్ చమత్కరించారు.

# సోనియా లేదా ప్రియాంకకు.. నడ్డా రాజ్యసభ సీటు !

**షిమ్లా:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాజ్యసభ పదవీ కాలం త్వరలో ముగుస్తోంది. ఈ సీటు సోనియాగాంధీ లేదా ప్రియాంక గాంధీకి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ ప్రతిభా సింగ్ తెలిపారు. సోనియా, ప్రియాంకలకు ఆసక్తి ఉంటే ఈ సీటుకు వారి పేర్లను పరిశీలిస్తామని చెప్పారు. ఈ విషయమై సీనియర్ కాంగ్రెస్ నేతలతో చర్చిస్తామన్నారు. దేశవ్యాప్తంగా 56 రాజ్యసభ సీట్లకు ఎన్నికల కమిషన్ ఇటీవల షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని నడ్డా ప్రాతినిధ్యం వహిస్తున్న సీటుకు కూడా ఎన్నిక జరగనుంది. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 సీట్లకుగాను 40 సీట్లతో కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ ఉండటంతో ఈ సీటు కాంగ్రెస్‌కే దక్కనుంది. వచ్చే నెల హిమాచల్‌ప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు జరగనున్న సమయంలో ఈ సీటుకు ఎన్నిక జరగనుంది. 2018లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నపుడు నడ్డా హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం వచ్చే ఏప్రిల్ 2తో ముగియనుంది. రాష్ట్రంలో మొత్తం 3 రాజ్యసభ



సీట్లుండగా మూడు ప్రస్తుతం బీజేపీ ఖాతాలోనే ఉన్నాయి.

## అతనికి ఉపాధ్యక్ష పదవి ఆఫర్ చేయలేదు: ట్రంప్ క్యాంపు



**వాషింగ్టన్:** ఈ ఏడాది నవంబర్‌లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రైమరీ పోరు ప్రస్తుతం జరుగుతోంది. రిపబ్లికన్ ప్రైమరీల్లో దేశ మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే దూసుకుపోతున్నారు. అయోవా, న్యూ హ్యాంప్‌షైర్ ప్రైమరీల్లో ఘన విజయం సాధించి రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి రేసులో? ట్రంప్ ముందున్నారు. త్వరలో జరగనున్న సౌత్ కరోలినా ప్రైమరీలోనూ ఆయనే హాట్ ఫేవరెట్‌గా ఉన్నారు.

అయితే తాజాగా తనతో పాటు ఈ ఎన్నికల్లో రన్నింగ్ మేట్‌గా ఉండాల్సిందిగా రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ జూనియర్‌ను ట్రంప్ కోరినట్లుగా వచ్చిన వార్తలపై కెన్నెడీ స్పందించారు. ఆయనతో పాటు ఉపాధ్యక్ష పదవకి పోటీ చేయాల్సిందిగా ట్రంప్ తనను అడినట్లు కెన్నెడీ ధృవీకరించారు. ఈ ఆఫర్‌తో తాను పొంగిపోయానని అని కెన్నెడీ పేర్కొన్నారు. అయితే తనకు ట్రంప్ రన్నింగ్‌మేట్‌గా ఉండేందుకు ఆసక్తి లేదని స్పష్టం చేశారు. ట్రంప్ సీనియర్ అడ్వైజర్ క్రిస్ లాసివిటా ఈ విషయమై స్పష్టతనిచ్చారు. ట్రంప్ క్యాంపు నుంచి ఎవరూ రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ సంప్రదించలేదని తెలిపారు. ఆయనను ఉపాధ్యక్ష పదవికి పోటీ చేయాల్సిందిగా ట్రంప్ అడిగారని కెన్నెడీ చెప్పడం వంద శాతం ఫేక్ న్యూస్ అని కొట్టిపారేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ సోదరుడు.. అమెరికా మాజీ అటార్నీ జనరల్ అయిన రాబర్ట్ కెనెడీ(అమెరికా అధ్యక్ష పదవికి సైతం పోటీ పడ్డారు) తనయుడే ఈ రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్.

## బస్సు డ్రైవర్‌కు గుండెపోటు.. 60 మంది ప్రాణాలు కాపాడి.. చివరికి

**భువనేశ్వర్:** బిహార్‌లో విషాదం చోటుచేసుకుంది. బస్సు నడుపుతుండగా గుండెపోటుకు గురైన డ్రైవర్.. అప్రమత్తతో వ్యవహరించడంతో 60 ప్రయాణికుల ప్రాణాలు నిలిచాయి. కానీ దురదృష్టవశాత్తూ అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన బాలాసోర్ జిల్లాలోని పటాపూర్ చక్‌లో మంగళవారం ఉదయం జరిగింది. పోలీసుల వివరాల



ప్రకారం.. పశ్చిమబెంగాల్‌కు చెందిన పర్యాటకులతో ఓ బస్సు బాలాసోర్‌లోని పంచలింగేశ్వరా లయం వైపు వెళ్తుంది. మార్గ మధ్యంలో బస్సు డ్రైవర్ గుండెపోటుకు గురయ్యాడు. ఛాతీతో ఉన్నట్టుండి నొప్పి రావడంతో వెంటనే బస్సును పక్కను నిలిపివేశాడు. అనంతరం అతడు స్పృహ కోల్పోయాడు. దీంతో తీవ్ర భయందోళనకు గురైనన ప్రయాణికులు వెంటనే స్థానికుల సాయంతో దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే అతను ప్రాణాలు విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. మృతిచెందిన డ్రైవర్‌ను షేక్ అక్తర్‌గా గుర్తించారు. అతడి అప్రమత్తతో ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు.

## ఇండియా'కు తొలి ఓటమి.. బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్

**న్యూఢిల్లీ:** ఇండియా కూటమికి తొలిపోరులోనే ఎదురుదెబ్బ తగిలింది. కూటమిలోని పార్టీలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)లు కలిసి తొలిసారి చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో పోటీ చేశాయి. పరోక్షంగా జరిగిన ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి ఎక్కువ కార్పొరేటర్ సీట్లున్నప్పటికీ అనూహ్యంగా బీజేపీకి చెందిన



మనోజ్ సొంకార్ మేయర్‌గా విజయం సాధించారు. కాంగ్రెస్ మద్దతుతో బరిలో నిలబడ్డ ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్‌పై మనోజ్ సొంకార్ గెలుపొందారు. మొత్తం 35 ఓట్లున్న కౌన్సిల్‌లో బీజేపీకి 14 మంది, ఆప్‌కు 13, కాంగ్రెస్‌కు 7, శిరోమణి అకాలీదల్‌కు ఒక సభ్యుడి బలం ఉంది. అయితే 8 మంది సభ్యులను ఓటింగ్‌లో పాల్గొనకుండా ప్రిసైడింగ్ అధికారి డిస్క్వాలిఫై చేయడంతో బీజేపీకి అభ్యర్థికి 15 ఓట్లు, ఇండియా కూటమి అభ్యర్థి 12 ఓట్లు వచ్చాయి. రిజల్ట్ ప్రకటించిన వెంటనే కాంగ్రెస్, ఆప్ సభ్యులు నిరసనకు దిగారు. ఛండీగఢ్ మేయర్‌గా బీజేపీకి చెందిన అభ్యర్థి విజయం సాధించడంపై ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్(ట్విటర్)లో స్పందించారు. బీజేపీ పట్టపగలు మోసం చేసి మేయర్ సీటు గెలిచిందన్నారు. మేయర్ ఎన్నిక కోసమే బీజేపీ ఇంత దిగజారితే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయం కోసం బీజేపీ ఇంకెంతకైనా తెగిస్తుందని కేజ్రీవాల్ మండిపడ్డారు.

## తేజస్వి యాదవ్ కు 60 ప్రశ్నలను సంధించిన ఈడీ అధికారులు

**ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ లో తేజస్విని విచారించిన ఈడీ**

**ఉదయం 11.35 గంటలకు పాట్నాలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్న తేజస్వి**

**ఈడీ కార్యాలయం వద్దకు భారీగా చేరుకున్న ఆర్జేడీ శ్రేణులు**

ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ లో ఆర్జేడీ నేత, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ ను ఈడీ అధికారులు విచారించారు. ఈ ఉదయం 11.35 గంటలకు బీహార్ రాజధాని పాట్నాలోని ఈడీ కార్యాలయానికి తేజస్వి చేరుకున్నారు. దాదాపు 60 ప్రశ్నలను ఆయనకు ఈడీ అధికారులు సంధించారు. ఆయనను ప్రశ్నిస్తున్న సమయంలో పెద్ద



సంఖ్యలో ఆర్జేడీ మద్దతుదారులు ఈడీ కార్యాలయం ఎదుట వేచి ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝా మాట్లాడుతూ... తేజస్వి యాదవ్, ఆయన కుటుంబ సభ్యులను ఈడీ ప్రశ్నిస్తుండటంపై మండిపడ్డారు. ఇది ఈడీ కార్యాలయం కాదని... ఇది బీజేపీ కార్యాలయమని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతిపక్ష పార్టీల నేతలకు ఈడీ సమన్లు వస్తుంటాయని దుయ్యబట్టారు. ఇదే సమయంలో ఎన్డీయే భాగస్వామి, హిందుస్థానీ ఆవామ్ మోర్చా నేత జితిన్ రామ్ మాంజీ మాట్లాడుతూ... అక్రమంగా సంపాదించిన వారంతా ప్రధాని మోదీ హయాంలో జైలుకు వెళ్లాల్సిందేనని చెప్పారు.

# వేసవి కాలంలో తాగునీటి సమస్య రాకుడదు

-మొదటి పేజి తరువాయి

విడిగా సర్పంచులకు అప్పగించాలని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగిసిపోతుందని, ఆ తర్వాత అధికారులే తాగునీటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సీఎం సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి కోసం నియోజకవర్గానికి కోటి రూపాయల చొప్పున ప్రత్యేక నిధులు విడుదల చేస్తామన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్‌ను తాగునీటికి వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరా బాధ్యత మిషన్ భగీరథ విభాగానిదేనని స్పష్టం చేశారు. తండాలు.. గూడేలు... అటవీ గ్రామాలకు నీరు అందడం లేదని... దీనిపై దృష్టి సారించాలన్నారు.

వచ్చే వేసవికాలంలో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కేవలం గోదావరి, కృష్ణా నదుల నుంచే రాష్ట్రమంతటికీ నీళ్లు ఇవ్వటం కాకుండా, కొత్తగా



ఏర్పడ్డ రిజర్వాయర్లను తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. అందుకు అనుగుణంగా కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. దీంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేయటం సులభమవుతుందని, తక్కువ ఖర్చుతో సాధ్యమవుతుందని అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక్ సాగర్ లాంటి కొత్తగా ఏర్పడ్డ రిజర్వాయర్లన్నింటినీ తాగునీటికి వాడుకోవాలని అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ డెవెలప్‌మెంట్ ఫండ్ కింద కేటాయించిన రూ.10 కోట్లలో ఒక కోటి రూపాయలను తాగునీటి అవసరాలకు ఖర్చు చేయాలని ఆదేశించారు.

రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని, వాళ్లకు ఆర్థికంగా చేయూతను అందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లు, గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థినీవిద్యార్థులు, పోలీసులకు అందించే యూనిఫాంలు కుట్టించే పనిని ఈ సంఘాల మహిళలకు అప్పగించాలని సూచించారు. అవసరమైతే తగిన శిక్షణను ఇచ్చి వారిని ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

# వంట అయినంక గరిటె తిప్పినట్లు.. కాంగ్రెస్ సర్కారుపై హరీశ్‌రావు సెటైర్లు..!

స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమం 'వంట అయినంక గరిటె తిప్పినట్లు' ఉందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. ఉద్యోగ భర్తీ ప్రక్రియను బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తమ ప్రభుత్వ ఘనతగా నియామక పత్రాల జారీ పేరుతో కాంగ్రెస్ సర్కారు హడావుడి చేస్తుండడం దౌర్భాగ్యమన్నారు. ఫిబ్రవరి ఒకటిన గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని కాంగ్రెస్ ప్రచారం చేసిందని.. దాని నుంచి విద్యార్థుల దృష్టి మరల్చేందుకు ముందు రోజున స్టాఫ్ నర్సులకు నియామక పత్రాల జారీ కార్యక్రమాన్ని హంగు ఆర్భాటంతో నిర్వహిస్తుందన్నారు. చేయని పనులకు డబ్బా కొట్టుకోవడం బదులు.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుపై శ్రద్ధ చూపాలని హరీశ్‌రావు హితవు పలికారు.

**బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఘనతే..**

తెలంగాణ వైద్యారోగ్య రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేర్చే లక్ష్యంలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆసుపత్రుల నిర్మాణంతో పాటు జిల్లాకో మెడికల్ కాలేజీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది కొరత లేకుండా ఉండేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్, ఫార్మాసిస్టు, ఇతర సిబ్బంది రిక్రూట్మెంట్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 5,204 స్టాఫ్ నర్స్‌పోస్టులకు 2022 డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేయగా.. 2023 జూన్ 22న 1,890 పోస్టులను కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 7,094కు పెరిగిందని తెలిపారు. 2023 ఆగస్టు 2న ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించి, తుది ఫలితాలు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ మొదలైందన్నారు. దాంతో తుది ఫలితాల విడుదలకు తాత్కాలిక ఆటంకం కలిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రస్థాయి కార్యక్రమం నిర్వహిస్తూ, నియామక పత్రాలు ఇచ్చే పేరిట హడావుడి చేస్తూ స్టాఫ్ నర్సు నోటిఫికేషన్ తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకుంటున్నదని విమర్శించారు.

**ఉద్యోగ నోటిఫికేషన్లు ఏమయ్యాయి?**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది 2లక్షల పోస్టులను భర్తీ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించి, అభ్యర్థులకు ఎలాంటి అప్లికేషన్ ఫీజు లేకుండా, ఏడాదిలోపే అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అలాగే గతంలో ప్రారంభించిన నియామకాల ప్రక్రియను వాటి షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ పేరిట పత్రికల్లో ప్రకటనలు విడుదల చేసిందని గుర్తు చేశారు. చెప్పినట్లుగా ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూప్-1 నోటిఫికేషన్, అలాగే ఏప్రిల్ 1న గ్రూప్-2, జూన్ 1న గ్రూప్-3,4 నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 1న పోలీసు సహా తరహా యూనిఫాం పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ఎదురుచూస్తున్న ఉద్యోగ అభ్యర్థులకు, విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

**నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు..**

స్టాఫ్ నర్సులుగా ఎంపికై బుధవారం నియామక పత్రాలు అందుకోబోతున్న అభ్యర్థులకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మన్ననలు పొందేలా అత్యుత్తమ సేవలందించి, ఉద్యోగంలో రాణించాలని ఆకాంక్షించారు. మొత్తం 7,094 స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు (%వీ‌ు=దీ%)ని అభినందించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నర్సుల సేవలను గుర్తించి, వారి గౌరవాన్ని మరింత పెంచేలా వృత్తి పేరును ఉన్నతీకరించిందని హరీశ్‌రావు అన్నారు. స్టాఫ్ నర్స్‌ని నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్స్‌ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్స్‌ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. నర్సు పోస్టుల పేరును మా ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేసి ఉన్నతీకరించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్టాఫ్ నర్సులుగా పరిగణించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు.

## గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలి : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**బడంగ్‌పేట :** అహింస మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప మహోనీయుడు మహాత్మా గాంధీజీ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రతి ఒక్కరూ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సహనం, ఓర్పు , అహింసా మార్గాలతో దేశ ప్రజలకు విముక్తి కల్గిందన్నారు. అనంతరం చందన చెరువు కట్టపై మొక్కలు నాటి పచ్చదనం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కందుకూరు జడ్పీ టీసీ జంగారెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, అనిల్ కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు అర్కల కామేష్ రెడ్డి, రాజ్‌కుమార్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఉడుత ఊపులకు.. కుక్క అరుపులకు గులాబీ శ్రేణులు దడవవు

ఉడుత ఊపులకు, కుక్క అరుపులకు గులాబీ శ్రేణులు దడవవని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. మోదీ సర్కార్ నిర్ణయాలు తీసుకున్న ఫలితంగానే ఓడిపోయామన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిశీలన జరుపకుండానే ఢిల్లీలో కూర్చుని కాళేశ్వరం మీద ఎన్నికలకు రెండురోజుల ముందట విడుదల చేసిన నివేదికనే ఇందుకు తార్కాణమన్నారు. అప్పటికీ, ఇప్పటికీ తెలంగాణ ప్రజలు గులాబీ బాస్ కేసీఆర్ వెంటే ఉన్నారని తేల్చిచెప్పారు. కేసులకు, దాడులకు గులాబీ శ్రేణులు భయపడరని స్పష్టం చేశారు.అధికార పార్టీ అరాచకాలపై గులాబీ దండు తిరగబడితే పాలక కాంగ్రెస్ పక్షం పత్తా దొరకదంటూ హెచ్చరించారు. అదే జరిగితే కాంగ్రెస్ పాలకులు ఢిల్లీలో తల దాచుకోవాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. దాడులతో రెచ్చిపోతే ఉపేక్షించేది లేదన్నారు. మొన్న సూర్యాపేట, నిన్న భోనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఉదంతాలను ఆయన వివరించారు. అధికారం ఉంది కదా అని అహంకారంతో ప్రవర్తిస్తే తెలంగాణ సమాజం ఉపేక్షించబోదన్నారు. నిజాం నవాబులను తరిమిన గడ్డ ఇదని అంతకంటే కాంగ్రెస్ పాలకులు ఎక్కువ కాదన్నారు. కొందరు రండలు కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఈ ఉడుత ఊపులకు, కుక్క అరుపులకు గులాబీ శ్రేణులు దడవారన్నారు.



మీరు ఆంధ్రాబాస్ వద్ద మోకరిల్లిన రోజునే మెడలు వంచి లంగాణ సాధించిన నేత కేసీఆర్ లాంటి నేత సారథ్యంలో పని చేసిన గులాబీ దండును ఎవరూ ఏమీ చెయ్యలేరన్నారు. ఆ మాటకు వస్తే తెలంగాణ మాదని ఎంత మాత్రం మీది కాదన్నారు. కేసీఆర్ సాధించిన రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రి పదవులతో పాటు టీపీసీసీ, టీ బీజేపీ ఇతర పార్టీలకు సారథ్యం వహిస్తున్నారన్నారు. అది కేసీఆర్ భిక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. పైసలున్నా కాంగ్రెస్ పాలకులకు పాలన చేత కాదని దుయ్యబట్టారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎదిగిన వారికి మాత్రమే పాలనానుభవం ఉంటుందన్నారు. చంద్రబాబు చెప్పులు మోసిన వారికి, వైఎస్సార్ బూట్లు నాకినోళ్లకు పాలనా అనుభవం ఎక్కడిదన్నారు. అప్పులు చెయ్యమన్నదే కాంగ్రెస్ పార్టీ నేతలని.. ఆ అప్పు మాఫీ చేయాలని అడిగితే చెప్పులతో కొట్టండి, కాలర్ పట్టి నెట్టండి అంటూ స్వయంగా మంత్రులు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో పాలనానుభవం ఏ పాటిదో అన్నది ఇట్టే తేలిపోతుందన్నారు. ఇదేనా తెలంగాణా సమాజం కోరుకున్న మార్పు అంటూ కాంగ్రెస్ పాలకులపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు.

# మెజార్టీ సీట్లే లక్ష్యం

**హైదరాబాద్ :** తెలంగాణలో మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకోవడమే లక్ష్యంగా బీజేపీ ప్లాన్ చేస్తుంది. ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేందుకు కసరత్తు ప్రారంభించింది. అందుకు వివిధ కమిటీలను వేసిన పార్టీ వారికి మార్గ నిర్దేశం చేసింది. మార్చి ఒకటి తర్వాతనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తుందని అభిప్రాయంతో బీజేపీ నేతలు ఉన్నారు. బీజేపీ శాసనసభ పక్ష నేత ఎంపికపై కూడా ఆ పార్టీ దృష్టి పెట్టింది. ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకుంది. త్వరలోనే ప్రధాని సభతో ఎన్నికల శంఖారావం మోగించనుంది కమలం పార్టీ. పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెంచింది. పార్లమెంటు ఎన్నికల్లో చేయాల్సిన కార్యక్రమాలపై వివిధ కమిటీలను వేసింది. ఆయా కమిటీలతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు సునీల్ బన్సల్, తరుణ్ చ్చుగ్?లు భేటీ అయ్యారు. ఆయా కంపెనీ చేయాల్సిన పనులపై మార్గ నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని వాల్ రైటింగ్స్, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్‌లతో పాటు మరిన్ని మార్గల్లో ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ డిసైడ్ అయింది. పార్టీలో చేరికలు పై దృష్టి పెట్టనుంది.పార్లమెంట్ ఎన్నికల్లో తమకు కాంగ్రెస్?కు మధ్యనే పోటీ ఉంటుందని భావిస్తోంది. కేసీఆర్ కుటుంబం అవసరం తెలంగాణ ప్రజలకి లేదని బీజేపీ నేతలు అంటున్నారు. మెజారిటీ సీట్లను గెల్చుకుంటామని చెబుతున్నారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో కోసం ప్రజల అభిప్రాయం తీసుకుంటామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పారు. నవ యువ ఓటర్ల కోసం సమ్మేళనాలు పెడతామన్నారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉన్నా సర్దుకుంటాయంటున్నారు. మోడీని మూడో సారి అత్యధిక మెజారిటీతో అధికారంలోకి తీసుకురావడం కోసం అందరం కలిసి ముందుకు పోతామన్నారు. ఈ నెలలోనే మోడీకి సంబంధించి రెండు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఇక పార్లమెంట్ ఎన్నికల కోసం పార్లమెంట్ పొలిటికల్ ఇంఛార్జులు, కన్వీనర్?లతో సమావేశం అయిన బన్సల్, తరుణ్ చుగ్.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సమావేశంలో నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఉత్తరాదిలో అనుసరించినట్లు దక్షిణాదిలో కుదరదని చెప్పినట్టు సమాచారం. బీజేపీ కార్యక్రమాలు , నేతల మాటలు బట్టి చూస్తే మార్చి మొదటి వారం తరువాతే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారానికి బ్రేక్!



-మొదటి పేజి తరువాయి

కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ప్రభుత్వం ప్రతిపాదించగా... గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సంతకం చేశారు. వారు ప్రమాణం చేయాల్సి ఉంది.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అమిర్ అలీఖాన్‌లను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై రాష్ట్ర హైకోర్టు మంగళవారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం యథాతథ స్థితినే కొనసాగించాలని, తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు కొత్త సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించవద్దని తన ఆదేశాల్లో పేర్కొన్నది. దాంతో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చేదాకా ప్రొఫెసర్ కోదండరామ్, అమిర్ అలీఖాన్‌లు ప్రమాణం చేయడానికి వీల్లేకుండా పోయింది.ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమిర్‌ఖాన్‌లను నియమించడాన్ని సవాల్ చేస్తూ బీఆర్‌ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దాంతో కోర్టు తాజా ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 8వ తేదీకి వాయిదా వేసింది. కాగా, కొద్ది నెలల క్రితం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు నామినేట్ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వారి పేర్లను తిరస్కరించారు.అయితే గవర్నర్ తమ నియామకాలకు ఆమోదం తెలుపకపోవడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని.. దాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ లేదని వారు పేర్కొన్నారు. ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈలోపే కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, అమిర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదం తెలపడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టుకు వెళ్లారు.

## ఆ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి



**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మంగళవారం నాడు లేఖ రాశారు. జంట నగరాలకు వస్తున్న రైల్వే ప్రయాణికులకు మరింత సౌలభ్యాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. చర్లపల్లి టర్మినల్ నిర్మాణానికి కొన్ని అడ్డంకులు ఉన్నాయని.. ఆ ప్రాజెక్టు కోసం భూ కేటాయింపులు కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఉత్తరం వైపు టర్మినల్ చేరుకునేందుకు ఉన్న రహదారి విస్తరణకు సహకారం అందించాలన్నారు. మౌలాలీ యార్డ్ స్టేషన్ సమీపంలో ట్రాక్ పైకి.. మురుగునీరు వస్తుండటంపై చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు.

## గద్దర్ విగ్రహ ఏర్పాటుకు లైన్‌క్లియర్..

-మొదటి పేజి తరువాయి



తరలించడం దగ్గర నుంచి అంతిమయాత్ర వరకు ఆయన అన్నింటినీ ముందుండి నడిపించారు. గద్దర్ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరిగినప్పటికీ... దగ్గరుండి చూసుకున్నది రేవంతే. గత ఎన్నికల్లో కూడా గద్దర్ కుమార్తె వెన్నెలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. అయితే, ఆ ఎన్నికల్లో ఆమె ఓటమిపాలయ్యారు. మరోవైపు, ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం ఏర్పాటు కానుండటంపై ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. గత కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఆ వెంటనే గద్దర్ విగ్రహం ఏర్పాటు కోసం తెల్లాపూర్ మున్సిపాలిటీ ఒక తీర్మానాన్ని చేసింది. దానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథార్టీ(%ఎవీణూ%) ఆమోదించింది. ఈ క్రమంలోనే అవసరమైన స్థలాన్ని కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. విగ్రహ ఏర్పాటు కావల్సిన స్థలం హెచ్‌ఎండీఏ పరిధిలోకి రావటంతో అనుమతులకు కొంత జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఎట్టకేలకు గద్దర్ విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం స్థలం కేటాయించటం పట్ల గద్దర్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


## అక్రమంగా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు



**వాస్తవ నేస్తం,ముధోల్:** అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ముధోల్ సీఐ మల్లేష్ అన్నారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలో మంగళవారం అక్రమంగా భైంసా నుండి ధర్మబాద్ కు తరలిస్తున్న 16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## ఇరిగేషన్ శాఖ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

– నష్టపోయిన పలు గ్రామాలని ఆదుకోవాలని విన్నపం



**వాస్తవ నేస్తం,ముధోల్:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ హైదరాబాద్ లోని ఇరిగేషన్ శాఖ మంత్రిని కలిసి నియోజకవర్గం లోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో అధిక వర్షాల కారణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చావెల్ల సుజల సరస్వతి లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు 316.20 భైంసా మండలంలోని సిరాల మరియు ఇలేగం ప్రాజెక్టు కోసం 15.94.00000 లోకేశ్వర్ మండలం కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 154.00.000 కొన్ని ప్రాజెక్టులు రోడ్లు ధ్వంసం అవడంతో రంగారావు పల్సి కార్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో గుండెగం గ్రామానికి చాలా నష్టం జరుగుతుందని దానికి 9845.70 లక్షలు కేటాయించాలని మంత్రికి తెలిపారు. ప్రాణహిత చావెల్ల ప్రాజెక్టుకు కెనాల్ కోసం నియోజకవర్గంలో మొత్తం 500 కోట్ల రూపాయలు వరకు అవసరం ఉందని మంత్రి గారికి విన్నవించి వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి స్పందించి వచ్చే బడ్జెట్ సమావేశంలోనే ఈ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా పతంగి బ్రహ్మానంద్.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

– సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగించాలి

– పదవీకాలం పొడిగించకపోతే పెద్ద మొత్తంలో ధర్నా చేస్తాం

– మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భుజంగరావు



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, అలాగే పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు తమ పదవీ కాలాన్ని పొడిగించాలని లోకేశ్వరం సర్పంచుల సంఘం అధ్యక్షులు భుజంగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కొన్ని నెలలుగా పెండింగ్లో లో ఉన్న నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి లక్షలాది రూపాయలను తాము వడ్డీలకు తెచ్చి అప్పులపాలయ్యామని, దీంతో కొంతమంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 31న సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున పంచాయతీ ఎన్నికలు జరిగి, నూతన పాలకవర్గాలు కొలువుదీరే వరకు తమ పదవీ కాలాన్ని పొడిగించాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ సమస్యలు పరిష్కరించాలని సర్పంచుల సంఘం అధ్యక్షులు భుజంగరావు కోరారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా పతంగి బ్రహ్మానంద్.



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు, గుడిహత్నూర్ మండల జడ్పిటిసి పతంగి బ్రహ్మానందం నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా పతంగి బ్రహ్మానందం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీజేపీ జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, బీజేపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుజ్జాల ప్రేమేందర్ రెడ్డి కి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. పతంగి బ్రహ్మానందం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు గుడిహత్నూర్ మండల్ ప్రజలు బీజేపీ కార్యకర్తలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# గాంధీని చంపుతూనే ఉన్నారు



గాంధీ ఎలా ఆత్మహత్య చేసుకున్నారు? గుజరాత్ సంఘ్ విద్యా సంస్థ 'సుఫలం శాల వికాస్ సంకుల్' 12.10.19న 9వ తరగతి పరీక్షల్లో ప్రశ్న. గాంధీది హత్య కాదని సంఘ్ ఉవాచ. గాంధీ చావు తప్పుడు ప్రచారమే ఈ ప్రశ్న అంతరార్థమని గాంధేయవాది ధీమంత్ బధియా వాపోయారు. పెరిగిన సారా అమ్మకాల అక్రమ వ్యాపారులతో ఇబ్బందుల గురించి పోలీసు అధికారికి జాబు రాయమని 12వ తరగతి పరీక్ష ప్రశ్న. గుజరాత్ ఎన్నికల్లో సారా పారిందని చదివాం. సారా అమ్మకాలు పెరిగాయని, అక్రమ సారా వ్యాపారులు ప్రజలను ఇబ్బందిపెడుతున్నారని ఈ ప్రశ్న ధ్రువీకరిస్తోంది. ప్రశ్నాపత్రంలో మా పాత్ర లేదని విద్యాధికారి భరత్ వధేర్ అన్నారు. గుజరాత్ విద్యా వ్యవస్థ సంఘ్ అధీనమని, కార్పొరేట్ల బానిసని దీనర్థం. గాంధీ జన్మభూమిలో సారాపారకం గాంధీని మరోమారు చంపుతోంది. ముందు జాతీయవాదం తెలుసుకున్నాను. తర్వాత చరిత్ర అర్థం, అవగాహన నేర్చుకున్నాను. మీన్ కాంఫ్ (నా పోరాటం) స్వీయ కథలో హిట్లర్. మోడీ మొదటిదే నేర్చుకున్నారు. తన ఆధికృత స్థిరీకరణలో ఎదురుదెబ్బ తిన్నప్పుడు హిట్లర్ చరిత్రనే మార్చాడు. నవతరాన్ని తన వైపు తిప్పుకున్నాడు.

నిన్న గుజరాత్‌లో జరిగిందీ, కొనసాగుతున్నదీ, నేడు మొత్తం దేశంలో వ్యాపిస్తున్నది ఇదే. 25 ఏండ్ల క్రితమే మోడీ గుజరాత్‌లో గాంధీ ఆదర్శాల భూస్థాపిత కుట్ర మొదలైంది. గాంధీని చంపిన నథూరాం గోడ్సేను సంఘ్ తప్పుబట్టలేదు. గుజరాత్‌లో గోడ్సేకు గుడి కట్టారు. ఇది నాటి ముఖ్యమంత్రి మోడీ దృష్టికి రాలేదు! సావర్కర్, గోడ్సేలను భారత రత్నతో సత్కరించగలరు. హిందు తాత్వికుడు, స్వదేశీ పరిమిత జ్ఞాని పటేల్‌ను కాకుండా నాస్తికుడు, సామ్యవాది, దార్శనికుడు, విశ్వవిజ్ఞాన ప్రజ్ఞాశాలి నెహ్రూను ప్రధానిగా ప్రతిపాదించారని గాంధీపైసంఘ్‌కి కోపం. పటేల్‌ను కాక తనను ప్రధానిగా ప్రకటించమని నెహ్రూ గాంధీని వత్తిడి చేశారు. సున్నిత మనస్క మహాత్ముడు బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. నెహ్రూయే గాంధీ హంతకుడు అని మోడీ, షా డప్పుకొట్టగలరు. పాఠ్యాంశాల్లో చేర్చగలరు. 30 జనవరి, 19 గాంధీ వర్ధంతి నాడు సంఘ్ స్త్రీలు గాంధీ బొమ్మపై గుండ్లు పేల్చారు. ఇది ప్రతి ఏడాది గాంధీ వర్ధంతి వేడుకని ప్రకటించారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయబడింది. మోడీ, షాలతో సహా ఎవరూ దాన్ని వ్యతిరేకించ లేదు.

మోడీ,–షా స్ఫూర్తితో ఈ ప్రక్రియ పెరిగింది. గోడ్సేను దేశభక్తుడని కీర్తించిన సాధ్వి ప్రజ్ఞ సంఘ్ పార్లమెంటు సభ్యురాలు. ఏ దేశం కోసం జీవితాన్ని అర్పించారో ఆ దేశవాసుల చేతిలో గాంధీ హత్య నాటి నమ్మలేని నిజం. నేటి పాలకుల అసూయ ద్వేషాలతో గాంధీ చరిత్ర మారటం, ఆత్మహత్య గుణహీనతకు గురికావటం ఊహించని వాస్తవాలు. గాంధీ నిరాడంబరత, సత్యవాక్కు నీతి నిజాయితీలు, మానవత్వం మరువరానివి. గాంధీ జీవితంతో ప్రపంచ నాయకులు స్ఫూర్తి పొందారు. గాంధీని చంపిన సంఘ్ ఆయన వారసత్వానికి తూట్లు పొడిచింది. గాంధీని చరిత్ర నుండి తొలగించటం, ఆ మహత్తర వ్యక్తిత్వానికి మసిపూయటం భవిష్య భారతానికి చేటు.మహాత్ముని మరణ వాస్తవాలు చరిత్రలో ఉన్నాయి. '38 ఏళ్ళ నథురాం వినాయక్ గోడ్సే 30-01 48 సాయంత్రం 5- 12కు మూడడుగుల దూరం నుండి గాంధీ గుండెలో, కడుపులో 3 గుండ్లు పేల్చాడు. మహాత్ముడు మరణించాడు. '31-01 -48న ప్రపంచ పత్రికల వార్త. గోడ్సే హిందు మహాసభ మరాఠీ దినపత్రిక 'హిందురాష్ట్ర' సంపాదకుడు. హిందు జాతీయవాద సంస్థలు సంఘ్, హిందు మహాసభల్లో క్రియాశీలక పాత్రధారి. సంఘ్ కల్పించిన విషపూరిత వాతావరణంతోనే ఇంతటి భయంకర, విషాద హత్య సాధ్యపడిందని తీర్మానించి నాటి గృహ మంత్రి వల్లభ్ పటేల్ సంఘ్‌ను నిషేధించారు. కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టడానికి బిజెపి పటేల్‌ను నెత్తికెత్తుకుంది. గాంధీ హత్యకు వెళుతున్నప్పుడు విజయులై తిరిగిరండని ఆప్టే, గోడ్సేలను సావర్కర్ దీవించారని హిందు మహాసభ సభ్యుడు, గాంధీ హత్యాపథక భాగస్వామి దిగంబర్ బడ్గె కోర్టులో చెప్పారు. హత్యకు ముందు ఆప్టే, గోడ్సేలు సావర్కర్‌ను పలుమార్లు సంప్రదించి, సలహాలు తీసుకున్నారని న్యాయమూర్తి జీవన్ లాల్ కపూర్ నిర్ధారించారు. ప్రజాస్వామ్య పద్ధతులను గాఢంగా విశ్వసించే గాంధీ అభిప్రాయ భేదాల పరిష్కరణకు గోడ్సేను చాలా సార్లు చర్చలకు పిలిచారు. గోడ్సే రాలేదు. పారదర్శక, ప్రజాస్వామ్య పద్ధతులను నమ్మని గోడ్సే, తాము వ్యతిరేకించే వారిని చంపే ఫాసిస్టు విధానాలనే పాటించాడు. రాజ్యాంగ అధికరణ 19 (2) భావప్రకటన దురుపయోగాన్ని నిషేధించింది. కానీ 'మీ నథురాం గోడ్సే బోల్తోయ్ (గోడ్సేను మాట్లాడుతున్నాను)' నాటకకర్త ప్రదీప్ దాల్వి, హిందుత్వ తీవ్రవాదులు, తమను అంగీకరించని వారిపై హింసాద్వేష ప్రచారం, వారి హత్య, ప్రత్యర్థి హత్య మత త్యాగమని చాటుకునే హక్కులు కావాలని వాదించారు.

నేడు ఇవే జరుగుతున్నాయి. గాంధీ హంతకులు గాంధీకి భావజాల శత్రువులు. సంఘ్ వీరి మెదళ్ళలో విషం నింపింది. గాంధీ దేశానికి నష్టమని, దేశభక్త గోడ్సే అర్జునుని వలె గాంధీని చంపాడని సంఘ్ అభిప్రాయం. గాంధీని జాతి పిత అనరాదని హిందు మతమే జాతీయతని 1961లో సావర్కర్ ఉద్బోధించారు. వాహ్ శరణార్థ శిబిరంలో సంఘ్ సేవల ప్రస్తావనకు స్పందిస్తూ, గాంధీ, నియంతలు హిట్లర్, ముసోలినీల నాజీలు, ఫాసిస్టులు ఇదే చేశారన్నారు. సంఘ్ మతోన్మాద, నియంతృత్వ సంస్థ అన్నారు. దశాబ్దాల మేధోవక్రీకరణ ఫలితమే గాంధీ హత్య. 1934లో మొదలైన గాంధీ వ్యతిరేకత 6 హత్యా యత్నాలతో 30-01-1948న గోడ్సే గాంధీని చంపడానికి దారి తీసింది. ఖాది గ్రామోద్యోగ సంస్థ, 2017 క్యాలెండర్, డైరీలపై గాంధీకి బదులు మోడీని ముద్రించారు. గాంధీ జయంతిని 'స్వచ్ఛ భారత్ దివస్' చేశారు. ఆ రోజును చెత్తతో నింపారు. గాంధీ వ్యతిరేకి, గాంధీ హంతకునికి గుడి కట్టిన సంఘ్ చనిపోయిన గాంధీపై కూడా ప్రతీకారం తీర్చుకుంటోంది. నియంతలు గత కాలపు ఘనతలను రూపుమాపి వాటి స్థానంలో కొత్త గుర్తులను ప్రతిష్టిస్తారు. చరిత్రను తమకు అనుకూలంగా పునర్లిఖిస్తారు. వర్తమానాన్ని తమ తాత్విక ప్రచారానికి, పాలన తోడ్పాటుకు వాడుకుంటారు.

ఇందుకు నాజీ నియంత హిట్లర్ పాలన, ఆయన రుద్దిన స్వస్తిక్ గుర్తు ఉదాహరణలు. మోడీయం నాజీయిజాన్ని మించిపోతున్నది. మందబుద్ధి వందిమాగధ మిత్రులు క్షుద్ర శత్రువులతో సమానమని ఆంగ్ల కవి, నవలా రచయిత నికొలాస్ బ్రెటన్ వ్యాఖ్య. నోట్లపై గాంధీ బొమ్మను తీసేయాలని హిందు మహాసభ మీరట్ అధ్యక్షుడు భరత్ రాజ్పూత్ కోరాడు. 'గాంధీ పేరు ఖాదీ అమ్మకాలను తగ్గించింది. గాంధీని తీసి మోడీని పెట్టడం మంచిదయింది. గాంధీ బొమ్మతో రూపాయి విలువ తగ్గింది. గాంధీని మించిన గుర్తింపు మోడీ పొందారు. 'హర్యానా బిజెపి మంత్రి అనిల్ విజ్ సమర్థించారు. తాను ఇందిర, నెహ్రూలను మించినవాన్నని, గాంధీని తలదన్నే జాతిపితనని మోడీ నమ్మకం. పాకిస్తాన్ మత భావాలతో మరణించింది. భారత్‌కూ ఆగతే పట్టబోతోంది. పాకిస్తాన్ ప్రముఖ పాత్రికేయుడు ఖలేద్ అహ్మద్ రాశారు. గాంధీ నుండి నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్ కింగ్ ప్రేరణ పొందారు. విశ్వమంతా గాంధీని చదివి, అనుసరించి లబ్ధి పొందింది. విశ్వకవి రవీంద్రుడు మహాత్మా అన్న మహానేత గాంధీ. ఆ మహాత్ముని ఘన వారసత్వాన్ని ఆచరించటమే ఆ మహా మనిషికి అసలైన నివాళి.

# తిండి గింజల్లో స్వయం సమృద్ధి ఎక్కడ?

ఆయుధాలే కాదు ఆహార ధాన్యాలకు కూడా విదేశాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులను నేడు దేశం ఎదుర్కొంటున్నది. అధికార మార్పిడి జరిగిన దగ్గర నుండి పాలక ప్రభుత్వాలన్నీ వ్యవసాయ రంగం లో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చే విధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది.1970 దాకా పెద్ద ఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వల్ల వాటి ధరలు నిరంతరం పెరుగుతూ సామాన్య కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి. దేశంలోని ప్రతి కుటుంబం తప్పనిసరిగా కందిపప్పు ను ఆహారంలో వినియోగిస్తాయి. పేదలకు, సామాన్యులకు లభించే పోషకాహారం కందిపప్పే. ఇప్పుడు ఆ కందిపప్పు కూడా వారికి అందుబాటులో లేనివిధంగా ధర పెరుగుతూ సంపన్న వర్గాలకే పరిమితమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. నాలుగైదు సంవత్సరాల క్రితం 60 లేక 70 రూపాయలకు లభించిన కందిపప్పు నిరంతరం పెరుగుతూ నేడు కిలో రూ. 180కి చేరింది. 2023 ఫిబ్రవరి సీజన్‌లో 90 నుండి 100 రూపాయల ధర వున్న కందిపప్పు జూన్‌లో రూ. 135 పెరిగి నేడు 185 రూపాయలకు ధర ఎగబాకింది. మారుమూల ప్రాంతాల్లో రూ. 200 దాకా కిలో ధర పలుకుతున్నది. కందిపప్పుతో పాటు పెసరపప్పు కిలో ధర రూ. 100 నుండి రూ. 120, మినపప్పు రూ. 80 నుండి 120, మేలు రకం రూ. 160 దాకా కిలో ధర పలుకుతున్నది. సెనగపప్పు కూడా రూ. 70 నుండి రూ. 100 చేరింది.ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు దేశంలో కంది సాగు 40.20 లక్షల ఎకరాలుగా ఉంటే, అందులో 11% కంటే ఎక్కువగా సాగు విస్తీర్ణత తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో 12 లక్షల, తెలంగాణలో 6 లక్షల ఎకరాల్లో మాత్రమే కంది సాగుతున్నది. ఇది గత విస్తీర్ణత కన్నా తక్కువ. తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాల్లో కూడా కంది పంట సాగు చేస్తున్నారు. కంది సాగు విస్తీర్ణత తగ్గటానికి ఆ పంటపై రైతాంగానికి న్యాయమైన ధర లభించకపోవడమే. 2018లో దేశంలో మొత్తం కందిపప్పు ఉత్పత్తి 43 లక్షల టన్నులు ఉండగా, 2023లో 34 లక్షల టన్నులకు పడిపోయింది. 2022- 23 పంట సీజన్‌లో కందిపప్పు ఉత్పత్తి లక్ష్యం 45.50 లక్షల టన్నులుగా ఉండగా, ఉత్పత్తి మాత్రం 34.30 లక్షలగా ఉంది. ఫలితంగా భారత వార్షిక పప్పుధాన్యాల వినియోగంలో 15% దిగుమతి చేసుకుంటుండగా, 2020- 21లో 24.66 లక్షల టన్నుల పప్పులను దిగుమతి చేసుకుంటే, 2021 -22లో 26.99 లక్షల టన్నుల పప్పులను దిగుమతి చేసుకున్నాం. కందిపప్పుకనీస దిగుమతి ధరను రూ. 351 పెంచమని సెంట్రల్ అరెకానట్ అండ్ కోకో మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ ఆపరేటివ్ లిమిటెడ్ కోరగా, అందుకు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ప్రెసిడెంట్ ఎ. కిషోర్ కుమార్ కోడ్గి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే కాకుండా కందిపప్పు, మినప పప్పు దిగుమతులపై 2025 వరకు ఎటువంటి ఆంక్షలు ఉండవని ప్రభుత్వం పేర్కొన్నది. ఫలితంగా దేశీయ మార్కెట్లో కంది పప్పు ధర పెరుగుతూ ఉంది. దేశ అవసరాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని పండించి బియ్యం ఎగమతి చేసే స్థాయికి ఎదిగామని చెప్పే దేశ పాలకులు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం ప్రకారం విదేశాల నుంచి బియ్యం దిగుమతి చేసుకోవడాన్ని ఎందుకు మభ్యపెడుతున్నారు. దేశంలో బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయో కూడా చెప్పడం లేదు. దేశ అవసరాలను మించి ధాన్యం ఉత్పత్తి జరిగి బియ్యం ఎగుమతి స్థాయికి చేరినప్పుడు బియ్యం ధరలు తగ్గాలి గాని పెరగకూడదు గదా! ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. కోట్లాది మంది ప్రజలు ఆకలితో ఎందుకు అలమటిస్తున్నారు. 2022లో గోధుమ ఎగుమతులను, 2023లో బియ్యం ఎగుమతులపై నిషేధం ఎందుకు విధించారు అన్న ప్రశ్నలకు మోడీ ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదు. 2018లో కిలో 40 రూపాయలు ఉన్న మేలు రకం బియ్యం ఇప్పుడు రూ. 58 ఎందుకు చేరింది? ప్రైవేట్ మార్కెట్లో 75 కేజీల మేలు రకం ధాన్యం బస్తాకు 2 వేల ధర ప్రస్తుతం లభిస్తున్నది.

## స్వాతంత్ర్య యోధులు కేశవులు

ఆయనొక పోరాట యోధులు. స్వాతంత్ర్య పోరాటంలో భారత మాత దాస్య శృంఖలాల విముక్తి కోసం సర్వం త్యాగం చేసిన మేరు నగ ధీరులు. అలా అంటే ఆయన ఒప్పుకునే వారు కాదు. భరత మాత దాస్య విముక్తి కోసం రాజీ లేని పోరు సల్పిన అశేష దేశభక్తు లలో తామూ ఒకరమని అంటూ ఉండే వారాయన. ఆయనే ధర్మపు రి క్షేత్రానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ మంత్రి కర్నె వెంకట కేశవులు (జననం 14-1-1924.. మరణం 30-1-2019). 1924 జనవరి 14న ధర్మపురి క్షేత్రంలో గోదావరి తీరాన గల తమ ఇంటిలో జన్మించిన కేశవులు, ధర్మపురి, కొత్తపల్లి, జగిత్యాల పాఠశాలలో విద్యా భ్యాసం గావించారు. జగిత్యాలలో 6వ తరగతిలోనే వందేమాతరం గీతాలాపన చేసి, శిక్షకు గుర య్యారు. అనంతర కాలంలో ధర్మపురి, ఆదిలాబాద్ ప్రాంతాలలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా తిరుగుబాటు బాట పట్టి, స్వాతంత్ర్య ఉద్యమం గూర్చి మారుమూల గ్రామాలలో చైతన్య కాంతులు వెలిగించడంలో కృత కృత్యులైనారు. ధర్మపురి క్షేత్రంలో సాహిత్య, నాటక సంస్థల వ్యవస్థా పనలకు కారణభూతులై, సొంత ఇంటిలో గ్రంథాలయం నిర్వహిం చారు. నైజాం ఏలుబడి ప్రాంతంలో జాతీయ పతాకావిష్కరణలు నిషేధితాలు. కఠినతర నేరంగా పరిగణించాలని ఆదేశాలున్న నేపథ్యం తాము కోరుకున్న స్వాతంత్ర్యం సిద్ధించిన శుభ తరుణాన, ధర్మపురి క్షేత్రవాసు లందరినీ పిలిచి, మరీ తమ స్వంత ఇంటి పైనే జాతీయ జెండా ఎగుర వేసారు. నాటి పోలీసులు విషయం తెలిసి హుటాహుటిన నాన్ బెయిల బుల్ వారంట్ తో విచ్చేయగా, మరో అనుచరులు, పౌరాణిక ప్రసిద్ధులు సంగనభట్ల మాణిక్య శాస్త్రితో కలిసి, తమ ఇంటి ముందు నుండి ప్రవహిస్తున్న నిండు గోదావరిలో దూకి, బల్లకట్టు ద్వారా ఇరువురు మంచిర్యాల రేవుకు, తద్వారా రైలు ద్వారా ముంబాయి చేరుకుని, అజ్ఞాత వాసం గడిపారు. తర్వాతి కాలంలో సిర్పూర్ ఎమ్మె ల్యేగా, రాష్ట్ర చేనేత సహకార మంత్రిగా, స్వాతంత్ర్య సమరయో ధుల సంఘ వ్యవస్థాపక బాధ్యుని గా పని చేశారు. కేశవులు జీవితంలో ఇది ఒక పార్శ్వం కాగా, తెలంగాణ లోనే మొదటిదైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి నాటక సంస్థ 1936 ప్రారంభ దశలో మేకప్ మన్ గా, పాత్రాలంకరణ నిపుణులుగా, ప్రయోక్తగా, చింతా మణిలో భవానీ శంక రుడుగా, మధుసేవలో శర్మగా, రామదాసులో తానీ షాగా విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1938లో ప్రధానంగా ఫిబ్రవరి 1వ తేదీన మంచిర్యాలలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్ మహా సభలు నస్పూరు శ్రీరాజా మురళీమనోహర్ రావు అధ్యక్షు లుగా, కేవి కేశవులు కార్యదర్శిగా నిర్వహించారు. మండలి బాధ్యునిగా, కేశవులు ఆనాడు ధర్మపురి నాట్యమండలిచే శ్రీకృష్ణ తులాభారం సాంప్రదాయ పద్య పౌరా ణిక నాటకం వేయించారు. ప్రప్రథమ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, ఆంధ్రపితామహ మాడ పాటి హన్మంతరావు, విమర్శ నాగ్రేసరులు సురవరం ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామాను జరావు, కాళోజీ నారాయణ రావు, నార్ల వేంకటేశ్వర్ రావు, వానమామ లై వరదాచార్య తదితరులను ఆహ్వానింప చేసి, నాటక వీక్షణం గావింప చేశారు. నాటకం ఆసాంతం చూసిన ప్రముఖులు ఎంతగానో ప్రశంసించారు. ఇటీవల చివరిసారి ధర్మపురి స్వామి దర్శనం చేసుకు నేందుకు విచ్చేసిన సందర్భంగా, "తెలంగాణ ప్రభుత్వం కళా రంగానికి, కళాకారులకు అనేక ప్రోత్సాహ పథకాలను చేపట్టింది.

## జాతిపిత మహాత్మ గాంధీకి ఘన నివాళులు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామపంచాయతీ ఆవరణలో మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వార్డ్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మునికి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. అహింస సత్యం అనే వస్త్రాలతో స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించి బానిస సంకెళ్లు నుంచి దేశాన్ని విముక్తి కల్పించిన మహనీయుడని వారు కొనియాడారు ప్రతి ఒక్కరూ మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని మహాత్ముని సిద్ధాంతాలు పాటించాలని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేష్, యాదయ్య, బాల్ రాజ్ ,యాదయ్య, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## పాలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి




**వాస్తవ నేస్తం,కోదాడ:** నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి మంగళవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అమీనాబాద్ గ్రామములోని సీతారామచంద్ర స్వామి దేవాలయ ముఖ ద్వారం శంకుస్థాపన చేశారు. ఒకటో వార్డులో డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్ రావు, పాండురంగ రావు, ఎంపీపీ చందూరు వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం రామేశ్వరం బండకు చెందిన చెన్నకేశవరెడ్డి అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో లేక్ వ్యూ విల్లాస్లో తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే ఇతను రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తుంటాడు. గత కొంతకాలంగా చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్నాడు. దీంతో గత కొంతకాలంగా ఉన్న అప్పుల బాధ భరించలేక అతని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చనిపోతున్నానని చెప్పాడు. అనంతరం కుటుంబ సభ్యులు అతని కోసం వెతకగా స్వగ్రామం అయిన పటాన్చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద ఈనెల 29వ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతన్ని కుటుంబ సభ్యులు తొలిత పటాన్చెరులోని ధృవ ఆసుపత్రికి తరలించారు. అనంతరం శ్రీకర్ ఆసుపత్రికి తరలించారు అతను చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో చనిపోయాడు ఈ మేరకు పటాన్చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎంపీపీ రవీందర్ గౌడ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఎంపీపీ రవీందర్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మనం స్వేచ్ఛ స్వతంత్రంతో బతుకుతున్నాం అంటే దానికి కారణం మహనీయుడు మహాత్మాగాంధీని గుర్తు చేశారు. బ్రిటిష్ పరిపాలనలో తనదైన శైలిలో అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకొచ్చి చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు మహాత్మాగాంధీని కొనియాడారు. యువత మహాత్మా గాంధీ ఆదర్శంగా ఎంచుకొని మంచి మార్గంలో ముందడుగు వేయాలని యువతకు తెలిపారు. ఈ మహనీయుని వర్ధంతి జయంతి వేడుకలు భవిష్యత్తులో పిల్లలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాములు, సుధీర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, యువనాయకులు కోరబోయిన నరేష్, కోటేష్ గౌడ్, సామాజిక సంఘ సేవకురాలు నీలం లత, ప్రవీణ్, స్వామి, మల్లేష్ యాదవ్, ప్రియాంక, నరేష్ చారి, అనిల్, సురేష్, అధికారుల నాయకులు పాల్గొన్నారు.

# మా అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం







**- ఎందరో పేదల ఆకలి తీరుస్తున్న మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు**

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** గత 13 ఏళ్లుగా అనాధలు, అభాగ్యులు, నిరుపేదలు, వృద్ధులు, వలస కూలీలకు, ఆహారం, వస్త్రాల రూపంలో సేవలు అందిస్తున్న మా అమ్మానాన్న ఫౌండేషన్ 13వ, వార్షికోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రమైన లోకేశ్వరం లోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయా రంగాలలో సేవలందిస్తున్న పలువురికి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆంజనేయులు సమాజ సేవ చేయాలన్న లక్ష్యంతో మా అమ్మ నాన్న ఫౌండేషన్,ను స్థాపించి 13 ఏళ్లుగా సేవలందించడం అభినందనీయమని అన్నారు. ఆయన చేసే ఈ మహత్తర సేవాయజ్ఞంలో మరికొందరు దాతలు ముందుకు వచ్చి చేయూతనివ్వాలని కోరారు. అలాగే తమ వంతుగా ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, ఆంజనేయులు సేవల జైత్రయాత్ర నిర్విఘ్నంగా సాగి, మరిన్ని అవార్డులు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అనంతరం వారి చేతులమీదుగా సుమారు 100 మంది పేదవారికి బ్లాంకెట్లు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బజార్హత్నూర్ ఎంపీడీవో రాధ రాథోడ్, శ్రీ సాయి అనాధాశ్రమం వ్యవస్థాపకులు దిబ్బడి అశోక్, మగ్గిడి దిగంబర్, చాకేటి లస్మన్న, అశోక్, సుకుమార్, శ్రీరాములు, సురేష్, సుమీద్, మాసం అనిల్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘం సభ్యురాలికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** బోథ్ మండలంలోని బాబేర గ్రామానికి చెందిన గిరిజన మహిళా, సహాయక సంఘం సభ్యురాలు ఆత్రం సుశీలకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును మంగళవారం లోకేశ్వరం మండలంలోని వెంకటేశ్వర గార్డెన్ లో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ అంజనేయులు, మా అమ్మ నాన్న ఫౌండేషన్ 13వ వార్షికోత్సవం సందర్భంగా శాలువతో సన్మానించి మేమొంటో అందించారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ.. ఒక మారుమూల గ్రామాలలో ఉంటూ పొదుపు సంఘాలలో చేరి అంచులంచెలుగా ఎదుగుతూ సంఘం అధ్యక్షురాలుగా గ్రామ సంఘం మండల సమాఖ్య కార్యదర్శిగా సంఘాలలలో చేరిన సుశీల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మారుమూల గిరిజన గ్రామాలలో మహిళా సంఘం సభ్యులకు సానిటేషన్ పైన, ఆహార భద్రత పౌష్టికాహారం పైన ఆరోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, హరిత హారము, వ్యాధులు రాకుండా ముందు ముందు జాగ్రత్తల పై, మరుగుదొడ్ల నిర్మాణం సామాజిక కార్యక్రమంలో పాల్గొన్నని సామాజిక సేవకు గుర్తింపుగా 2020 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే అత్యధిక వెనుకబడిన జిల్లా ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మారుమూల గ్రామమైన బాబెర గ్రామం నుంచి ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి మహిళల్లో స్వయం సహాయక సంఘంలో చురుకుగా పాల్గొంటున్నా ఆమెను గుర్తించి రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ చేతుల మీదుగా స్వచ్ఛ గృహి అవార్డును అందజేయడం జరిగిందన్నారు. ఆమె చేసిన సేవలు గాను ఆమెకు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపిక చేసి అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్‌పై హస్తం గురి



**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఊరట దక్కింది ఏదైనా ఉంది అంటే అది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే. ఇక్కడ కాంగ్రెస్ కేవలం ఒక్కస్థానంలో మాత్రమే విజయం సాధించింది. దీంతో హస్తం పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చినా గ్రేటర్‌పై పట్టు చిక్కలేదు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు గ్రేటర్‌పై ఫోకస్ పెట్టారు. సైలెంట్‌గా ఆపరేషన్ హస్తం షురూ చేసినట్లు కనిపిస్తోంది. బలమైన క్యాడర్ ఉన్న లీడర్లను కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే మర్యాదపూర్వక భేటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సీఎంను కలిసే గ్రేటర్ నేతల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది.కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్‌పై పట్టు ఇప్పుడు చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌లో గుర్తింపు దక్కని బలమైన నేతలను కాంగ్రెస్ ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోసం సీటు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌ను కలిశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమైంది. కృష్ణారెడ్డి బాటలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు హస్తం గూటికి చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన భార్య, వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి, తీగల కృష్ణారెడ్డి కోడలు రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డితోపాటు పలువురు కీలక నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పట్నం మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే చివరి నిమిషంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ విషయం తెలుసుకుని ఆయనకు హుటాహుటిన మంత్రి పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లో చేరలేదు. తాజాగా మరోమారు ఆయన హస్తం నేతలతో టచ్‌లోకి వెళ్లారు. చేవెళ్ల ఎంపీ టికెట్ మహేందర్‌రెడ్డికి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కూడా సీఎం రేవంత్‌ను కలిశారు. ఆయన సీఎంను కలవడంపై భిన్నంగా స్పందించారు. వందల సార్లు కలుస్తానని చెప్పారు. తద్వారా తాను కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధం అన్న సంకేతాలు ఇచ్చారు.ఇక తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కూడా సీఎం రేవంత్‌ను కలిశారు. పక్షం క్రితం మంత్రి పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లారు. దాదాపు గంటపాటు చర్చించారు. ఈ క్రమంలో ఆదివారం ప్రకాశ్‌గౌడ్ ముఖ్యమంత్రితో భేటీ కావడం చర్చనీయాంశమైంది. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా.. ఈ భేటీ వెనుక రాజకీయం ఉన్నది అన్నది సుస్పష్టం. త్వరలో గ్రేటర్ పరిధిలోని మరికొంతమంది ఎమ్మెల్యేలు కూడా రేవంత్‌రెడ్డికి కలుస్తారని తెలుస్తోంది.

## జీవో 59 రీబి వెరిఫికేషన్...

**హైదరాబాద్ :** జీవో 59.. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి తీసుకొచ్చింది. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రమబద్ధీకరించేందుకు ఈ జీవోను తీసుకొచ్చామని అప్పటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పెద్దలు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులతో ఈ జీవో పై విస్తృతంగా ప్రచారం చేయించారు. అయితే ఈ జీవోలో ఉన్న లొసుగుల ఆధారంగా చాలామంది ప్రభుత్వ భూములను అక్రమంగా క్రమబద్ధీకరించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. అలా భూములను క్రమబద్ధీకరించుకున్న వారిలో నూటికి 99 శాతం భారత రాష్ట్ర సమితి నాయకులే ఉన్నారని విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో 59 కి సంబంధించి రోజుకొక సంచలనమైన అంశం తెరపైకి వస్తోంది. అంతేకాదు నిషేధ జాబితాలో ఉన్న భూములను భారత రాష్ట్ర సమితి నాయకులు జీవో 59 పేరుతో క్రమబద్ధీకరించుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా క్రమబద్ధీకరించిన భూముల వ్యవహారంపై రేవంత్ దృష్టి సారించారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన జీవో 59 ని రీబి వెరిఫికేషన్ చేయాలని నిర్ణయించారు.గత భారత రాష్ట్ర సమితి హయాంలో జీవో 59 ని తెరపైకి తీసుకువచ్చింది. ప్రభుత్వ భూములలో దశాబ్దాల నుంచి ఇల్లు కట్టుకొని ఉంటున్న వారికి ఆ స్థలాలను క్రమబద్ధీకరణ చేసేందుకు జీవో 59 తీసుకొచ్చింది. ఆ భూముల్లో నివాసం ఉంటున్న వారి నుంచి క్రమబద్ధీకరణ పేరుతో కొంత ఫీజు వసూలు చేసింది. ఆ స్థలాన్ని వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసింది. అయితే ఇందులో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయనే ఆరోపణలున్నాయి. ఇలాంటి నిర్మాణాలు లేని ప్రభుత్వ భూముల్లో ఎప్పటినుంచో నిర్మాణాలు ఉన్నట్టు చూపించి ఎకరాల కొద్దీ భూములను తమ పేరుతో భారత రాష్ట్ర సమితి నాయకులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ప్రభుత్వం గుర్తించింది. పూర్తిగా పరిష్కారమైన, క్రమబద్ధీకరించి రిజిస్ట్రేషన్లు కూడా చేసిన దస్త్రాలను మళ్లీ పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఫీజులు చెల్లించి ఇంకా రిజిస్ట్రేషన్ కాని దరఖాస్తులు ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిపివేయాలని అధికారులను ఆదేశించింది. క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకొని, జీవోలో నిర్దేశించిన మేరకు ఫీజులు చెల్లించినప్పటికీ కొన్ని స్థలాలకు ఇంకా రిజిస్ట్రేషన్ చేసి కన్వెన్షన్ డీడ్ ఇవ్వడం పూర్తి ఆకపోవడంతో కాకపోవడంతో.. ఇలాంటి ఫైల్స్ ఎక్కడికక్కడే నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాప్తంగా ఇలాంటి ఫైల్స్ 1000 వరకు ఉన్నట్లు సమాచారం. అయితే వీటి విలువ కోట్లల్లో ఉంటుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జీవో 59 కింద క్రమబద్ధీకరణ చేసిన ఫైళ్లల్లో ఎక్కువ శాతం రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్ గిరి, సంగారెడ్డి జిల్లాలో ఉన్నాయి. క్రమబద్ధీకరణ పేరుతో ఇక్కడ భారీ ఎత్తున ప్రభుత్వ భూములను అధికార పార్టీకి చెందిన నాయకులు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆయా జిల్లాల పరిధిలో 59 జీవో కింద చేసిన భూ రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ స్థలాలలో నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు ఇవ్వద్దని ఆయా శాఖలకు చెందిన అధికారులను ఆదేశించింది..అయితే ప్రభుత్వం రీబి వెరిఫికేషన్ కోసం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో న్యాయపరంగా వివాదాలు తలెత్తే అవకాశం ఉన్నాయని తెలుస్తోంది.

# స్థానిక వార్తలు

## జాతి పితకు ఘన నివాళి



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే ధృడ సంకల్పంతో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, ఈడిఎం రవికుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంరెడ్డి, నలంద ప్రియా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆశోక్, నవీన్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత



**వాస్తవ నేస్తం,వైరా:** విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని మాజీ జిల్లా పరిషత్ ప్రాథమిక సభ్యురాలు బొర్ర ఉమాదేవి అన్నారు ఈరోజు ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో జరిగిన అల్పాహార కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులకు తమ కుటుంబం ద్వారా విద్యాభివృద్ధికి ఎంతటి సహకారం నైనా అందిస్తామని తెలుపుతూ 10వ తరగతి విద్యార్థులకు పనుల్లో ఎగ్జామ్ పూర్తి అయ్యేవరకు ఆగు ఖర్చుకు 16,000 పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ్ కు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సమక్షంలో అందించారు రానున్న కాలంలో ఇలాంటి సహకారాన్ని కొనసాగించాలని అల్పాహారం కు అయ్యే ఖర్చులు అందించిన పాఠశాల టీచర్ లు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.
వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒక రూపుదిద్దుకోవటానికి 1970. 80 దశ కాలంలో ఆనాటి గ్రామ పెద్దలు వైరా మండల పరిషత్ తొలి అధ్యక్షులు బొర్ర భద్రయ్య ముఖ్య కారుకులు అని గతంలో సర్పంచిగా పనిచేసిన బొర్ర వెంకటేశ్వర పద్మావతి లు కూడా వైరాలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అభివృద్ధిలో అధికార యంత్రంగాన్ని వ్యక్తిగతంగానో పాల్పంచుకొని ఉన్నారని ఈ కుటుంబానికి చెందిన రాజశేఖర్ ఉమాదేవి కూడా ఇదే బాటలో నడవటం విద్యపై వారికి ఉన్న అభిలాష తెలియజేసిందని ఉపాధ్యాయులు దొడ్డ వరప్రసాద్ అన్నారు
ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాప్ సెక్రెటరీ మాధవరావు చంద్రశేఖర్ రామకృష్ణ రఫీ నర్సిరావు తులసి సీతారామారావు భాస్కరరావు రోజా మేరీ నేలవేణి కవిత అనితా దేవి పద్మావతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు




**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విధంగా వుదయం దినపత్రిక క్యాలెండర్ ను రిపోర్టర్ అనంతరావుతో కలిసి ఆవిష్కరించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**వాస్తవ నేస్తం,కోటగిరి:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పట్టుకున్నారు. మంగళవారం ఉదయం పోతంగల్ గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకొని తహసీల్దార్ కార్యాలయంకి తరలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేయాలన్నారు.

# మేయర్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మీటింగ్ హాల్లో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావు తో కలిసి మంగళవారం 21వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డ్ పొందినందుకు గానూ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇంజనీరింగ్, పరిపాలన, పట్టణ ప్రణాళిక, హార్టికల్చర్, పారిశుధ్యం, ఆరోగ్య, పారిశుద్ధ్యం, వంటి విభాగాలకు సంబంధించి ప్రతిపాదనలు, అదే విధంగా కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పలు నిర్మాణాభివృద్ధి పనులకు నిధులు, కావాల్సిన మౌళిక సదుపాయాలు, పెండింగ్ దశలో ఉన్న పనులు, వాటి పూర్తి, స్వచ్ఛ నిజాంపేట్ దిశగా చర్యలు, కాలనీలు, బస్తీల్లో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి కృషి, అదే విధంగా వీధి కుక్కల బెడద,ట్రాఫిక్ ఇబ్బందులు, దోమల ఫాగింగ్ చర్యలు వంటి పలు కీలక ప్రధాన అంశాలపై గౌరవ




ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలతో చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, వాటర్ వర్క్స్, రెవిన్యూ, హార్టికల్చర్, ఎలక్ట్రికల్, పోలీస్, ఇతర ముఖ్య విభాగాల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** జగద్గిరిగుట్ట లో ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆర్.ఎం.పి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నేడు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో పేద, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవలందించే ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులపై ఈమధ్య తరచూ దాడులు జరగడం బాధాకరమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని విధాల అండగా ఉంటూ వారికి మద్దతుగా నిలిచామని, ప్రభుత్వ మార్పు తర్వాత ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్.ఎం.పి / పిఎంపి వైద్యుల పట్ల అణచివేత ధోరణి అవలంబించడం సిగ్గుచేటని, ఆర్.ఎం.పి/ పి ఎం పి వైద్యులకు తమ పూర్తి మద్దతు ఎల్లపుడూ ఉంటుందన్నారు. అనంతరం తెలంగాణ ఆర్.ఎం.పి/పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో




కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, సాజిద్, సిపిడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హుస్సేన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగభూషణం, జగద్గిరిగుట్ట సంఘం అధ్యక్షులు వంగరి విష్ణు, ప్రధాన కార్యదర్శి రాము, కోశాధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం: బండి రమేష్

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం, హామీని నిలబెట్టుకుంటాం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నారు, మంగళవారం మధ్యాహ్నం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ “బి బ్లాక్” అధ్యక్షులు తూము వేణు కలిసి వచ్చి నాకు ఇచ్చిన ఈ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేస్తానని సానుకూలంగా స్పందించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, శేరే సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మహాత్మునికి నివాళులు అర్పించిన జనసేన నాయకులు

**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు జనసేన పార్టీ ఆఫీస్ 5 వ ఫేస్ వద్ద కూకట్పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు జీ.వి. వెంకటేశ్వరరావు (రిటైర్డ్ మిథని ఇంజనీర్) గాంధీజీ చిత్ర పటమునకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహాత్ముని మార్గం యువకులకు ఆదర్శనీయమని అహింసా మార్గంలో పరదేశిలను పాలన నుంచి ముక్తి కలిగించిన మహనీయుడు అని, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛను అందించిన వ్యక్తి మన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోఆర్డినేటర్ కొల్లా శంకర్, వేముల మహేష్ , డివిజన్ ప్రెసిడెంట్లు కలిగినిడి ప్రసాద్, సాలాది శంకర్, సిరిగి నీడి, హరీష్, జనసైనికులు నవీన్ శ్రీనివాస్ గోవిందా, వెంకటస్వామి, అశోక్, రాము, సుబ్బు , మధు సుధన్ రెడ్డి, సమ్మెట నరేంద్ర




, సురేష్, శేఖర్ , రంగబాబు , సుబ్బారావు, మహిళలు ముంతాజ్ , మహాలక్ష్మి, సత్యా, లక్ష్మి , ద్రాక్షాయిని మరియు జనసేనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, RNI NO: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com